విషయము నెం• 163

విషయము:- భూ అధిగ్రహణము - నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం - సర్వే నంబర్లు 181, 187 మొదలగు వాటిలో 200 అడుగుల రోడ్డు నిర్మాణము, బ్లాక్-3, అనకాపల్లి - 100 అడుగులకు తగ్గించుటకు - ఆమోదము కొరకు•

• • • •

విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ రిజల్యూషను నంబరు, 4 తే•28-9-85లో సర్వే నంబర్లు 181, 187, 1362, 1363, 1364 మరియు 1365 లో ఎ•4•65 సెంట్లు అనకాపల్లి నందు, 200 అడుగుల రోడ్డు వేయుటకు ఐ•డి•ఎస్•ఎమ్•టి• స్కీము నందు ప్రతిపాదించిరి•

తరువాత కొంత కాలమునకు, నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు వారు ఐ•డి•ఎస్•ఎమ్•టి• లోకల్ లెవెల్ కో ఆర్డినేషన్ కమిటీ తే•8-9-90దీ న తిరిగి ఈ 200 అడుగుల రోడ్డు ఎన్•హెచ్• బైపాస్ సబ్బవరం రోడ్డు పరిశీలన జరిపి, ఈ రోడ్డు చాలా ఖర్చుతో కూడుకున్నదని, ఎటువంటి లాభదాయకము లేదనియూ భావించి ఐ•డి•ఎస్•ఎమ్•టి• స్కీములో ఇది తీసివేయుట జరిగినది•

అయితే ఈ రోడ్డు జి•ఎన్•టి• రోడ్డును బైపాస్ రోడ్డును కలుపుతూ జోనల్ డెవలప్‌మెంటు ప్లానులో వుండుట వలను, ఇదిచాలా ముఖ్యమైన రోడ్డు కాబట్టి పూర్తిగా దీనిని తీసివేయుట జరుగదు• అందుచేత ఈ క్రింది విధంగా నిర్ణయము తీసుకొనుట జరిగినది•

1• ఈ 200 అడుగుల లింకు రోడ్డును 100 అడుగులకు తగ్గించుట•

2• ఈ ఏరియాలో భూ అధిగ్రహణమును పూర్తిగా వదిలివేయుట•

3• ఎప్పుడైన భూ స్వంతదారులు లేఔటు ఎప్రూవల్ కోసం దరఖాస్తు పెట్టుకున్నప్పుడు, తగ్గించిన 100 అడుగుల రోడ్డును వారే వేసుకొనే విధంగా•

పై అంశమును వుడా బోర్డు వారి ఆమోదము కోసం వుంచడమైనది•

163. ఆమోదించడమైనది.